రామయ్యకు రాపత్తు సేవ

అలంకరణలో రామయ్య

భద్రాచలం, డిసెంబర్ 30: ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా శనివారం భద్రాచలం సీతారామచంద్రస్వామి స్వామి వారికి రాజవీధిలోగ విశ్రాంత మండపంలో అర్చకులు శనివారం రాపత్తు సేవ నిర్వహించారు. స్వామి వారిని మేళ తాళాలు, మంగళ వాద్యాలు, వేద మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పల్లకిలో మండపానికి తోడ్కొని వచ్చారు. స్వామి వారికి విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం జరిపించారు. ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. రాత్రి దొంగల దోపోత్సవం నిర్వహించారు.

స్వర్ణ తులసి పూజలు..

భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం అంతరాలయంలో మూలవరులకు అర్చకులు శనివారం స్వర్ణ తులసి పూజలు చేశారు. స్వామి వారి నిత్య కల్యాణ మూర్తులకు బేడా మండపంలో నిత్య కల్యాణం నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

'అర్హులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి'

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న స్థానికులు

రామవరం, డిసెంబర్ 30 : అర్హులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని మాయాబజార్ వాసులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కోరారు. శనివారం మాయాబజార్‌ను సందర్శించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు తమ సమస్యలను వివరించారు. వీకే 7 ఓసీ విస్తరణలో ధన్బాద్ పంచాయతీ పరిధిలోని మాయాబజార్ నిర్వాసితుల్లో కొంతమందికి అన్యాయం జరిగిందని వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో రుద్రంపూర్ సీపీఐ సెక్రటరీ తోట సంతోష్, బందెల నర్సయ్య, గనిగళ్ల వీరస్వామి, మురాద్, ఏరువ రాంచందర్, గ్రామస్తులు మంగమ్మ, అబ్బులు, శంకర్, హైట్ శివ, సాంబ, బన్ను, ఐలు, జమీర్, జాఫర్ పాల్గొన్నారు.

రూ.1.30 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 30 : భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ డాక్టర్ వినీత్ గంగన్న ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం దాడులు నిర్వహించి రూ.1.30 కోట్ల విలువైన గంజాయిని పట్టుకున్నారు. గంజాయి తరలుతున్న విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ బెల్లం సత్యనారాయణ, ఎస్సైలు ప్రవీణ్, సుమన్ తమ సిబ్బందితో లక్ష్మీదేవిపల్లి మండలంలోని రేగళ్ల క్రాస్‌రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఇదే క్రమంలో ఏపీబీ నుంచి కొత్తగతూడెం వైపు వస్తున్న లారీని అడ్డుకున్నారు. లారీవెనుక భాగంలో రహస్యంగా తరలిస్తున్న 650 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

నోటీసు

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, మంగళగిరి

I.A. No. 1588 /2018 in A.S. No. / 2018

బిట్వీన్:

కె. కృష్ణ వేణి ....పిటీషనర్/అప్పీలెంట్

మరియు

వై. సుందరి & ఇతరులు ...రెస్పాండెంట్‌లు

To,

R-2: కొల్లిపర వెంకటేశ్వర రావు, S/o. రామమూర్తి, డోర్.నెం. 17-1-02/3ఎ, సీతారామ నగర్ కాలనీ, భద్రాచలం, తెలంగాణ రాష్ట్రం.

పైనెంబరు ఐ.ఏ.లో పిటీషనర్ దాఖలు చేసిన పిటీషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **ది. 04-01-2024**న శ్రీ కోర్టువారి ఎదుట వాయిదా కలదు. కావున సదరు వాయిదా తేదిన కోర్టువారి ఎదుట ఉ॥గం॥ 10-30ని॥ లకు హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియ చేసుకొనవలెను లేనియెడల మీ పరోక్ష మందు తీర్మానం జరుగును. కావున తెలియ చేయటమైనది.

వాయిదా తేది : 04-01-2024

డొడ్డా శ్రీనివాస రావు, శ్రీమతి వల్లంశెట్టి సుజని
న్యాయవాదులు, మంగళగిరి. సెల్: 9849120408

దమ్మపేట ఉపాధ్యాయుడికి గోల్డ్ మెడల్

అశ్వారావుపేట, డిసెంబర్ 30: దమ్మపేటలోని ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కత్తుల సతీశ్ ఎమ్మెస్సీలో గోల్డ్‌మెడల్ సాధించారు. క్యారీర్ అడ్వాన్స్‌మెంట్‌లో భాగంగా 2020-22 వరకు డాక్టర్ .బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో సతీష్ ఎమ్మెస్సీ (జుయాలజీ) పూర్తి చేశారు. యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన సతీష్‌కు యూనివర్సిటీ స్నాతకోత్సవ వేడుకల్లో యూజీసీ చైర్మన్ ఎం జగదీశ్‌కుమార్, వైస్ ఛాన్స్‌లర్ కే సీతారామారావు ఈ నెల 28న హైదరాబాద్‌లో గోల్డ్ మెడల్, అందజేసి సత్కరించారు. సతీష్‌ను హెచ్ఎం టీ ఉషారాణి, ఉపాధ్యాయులు అభినందించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

FLAT FOR SALE

★ కొత్తగూడెం, గౌతమ్‌నగర్ ఏరియాలలో 3 అంతస్తుల బిల్డింగ్, 1st Floor, 2nd Floor అమ్మబడును. పడమర ముఖం కొత్త డబుల్‌బెడ్ రూం ఫ్లాట్లు కబ్‌బోర్డ్స్ కలిగి ఉంది. బ్యాంక్ లోన్ సౌకర్యంకలదు., సెల్ : 9398923124

KMM

OWN BUSINESS OFFER

★ 18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.

NT-2580-All

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు 10 సం॥ల అనుభవంగల Legal Advisor (లాయర్) లోకల్/అవుట్ స్టేషన్ (అవసరమైనప్పుడు) వెళ్లగలవారు కావలెను. వయస్సు: 35-60 సం॥. జీతం: 30-50,000/- మరియు బ్యాంకింగ్, LIC, చిట్‌ఫండ్ కంపెనీలో అనుభవంగల క్లర్క్స్ కావలెను. వయస్సు: 25-55 సం॥ లోపు. జీతం: 20-30,000/-. Ph: 9032289341.

NT-319306

CHANGE OF NAME

I, **GUDIPUDI JAGADEESH,** H/o. **GUDIPOODI SUNITHA** (old name), R/o. H.No.11-8-159/2, Near Karthik Hospital, Lenin Nagar, Khammam town and District, Telangana -507001, Hereby changed my Wife name from **GUDIPOODI SUNITHA** to **GUDIPUDI SUNITHA** (New name). Henceforth, I Shall be called as **GUDIPUDI JAGADEESH** (S/o.Gudipudi Sreenivasa Rao) H/o.**GUDIPUDI SUNITHA** For all purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

వారాంతపు సంతకు 'వెలుగు'

- రాత్రిళ్లు రుద్రంపూర్ అంగడి మిరుమిట్లు
- రూ.2.5 లక్షలతో ఎల్ఈడీ లైట్లు అమర్చిన సింగరేణి యాజమాన్యం
- హర్షం వ్యక్తం చేస్తున్న సింగరేణీయులు, వ్యాపారులు

ఎల్ఈడీ వెలుగుల్లో వారాంతపు సంత

రామవరం, డిసెంబర్ 30: సింగరేణి యాజమాన్యం అండర్ మైన్స్, ఓసీల ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు ఎల్లప్పుడూ ముందుంటుంది. వారికి ఎలాంటి సమస్య వచ్చిన సామాజిక బాధ్యతగా తీసుకొని వాటిని పరిష్కరిస్తుంది. దీనిలో భాగంగా వ్యాపారులు, వినియోగదారుల సౌకర్యార్థం ఇటీవల యాజమాన్యం కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ మార్కెట్ సెంటర్‌లో రూ.2.5 లక్షలతో 200 వాట్ల సామర్థ్యం 120 ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేసింది. దీంతో స్థానికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

చీకట్లు మటుమాయం..

రుద్రంపూర్ ప్రాంతంలో ప్రతి గురువారమూ వారాంతపు సంత జరుగుతుంది. ఈ సంతకు రుద్రంపూర్ నుంచే కాక గౌతంపూర్, ధన్‌బాద్, మాయాబజార్, పెనగడప, రాంపురం, త్రీ ఇంక్లైన్, 4 ఇంక్లైన్‌వాసులు కూరగాయలు, నిత్యావసరాలు కొనేందుకు వస్తుంటారు. గతంలో మార్కెట్ ప్రాంతంలో వీధి దీపాలు లేకపోవడంతో సంతకు వచ్చేవారు, సరుకులు, కూరగాయలు ఇచ్చేందుకు వ్యాపారులు ఇబ్బందిపడేవారు. సింగరేణి యాజమాన్యం ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయడంతో సమస్యకు పరిష్కారం దొరికినట్లయింది. మంచినీటి వసతి కూడా కల్పించాలని వ్యాపారులు, స్థానికులు కోరతున్నారు.

లైట్లు అద్దెకు తెచ్చుకునే బాధ తప్పింది..

గతంలో సంతకు వచ్చేటప్పుడు అద్దెకు లైట్లు తెచ్చుకునే వాళ్లం. ఇప్పుడా అవసరం లేకుండాపోయింది. రాత్రిళ్లు ఇప్పుడు పగటి పూట బేరం చేసినట్లే ఉంది. గతంలో చాలీ చాలని లైటింగ్‌తో ఇబ్బందిపడ్డాం. డబ్బులు లెక్కపెట్టి ఇవ్వడంలో తేడాలు వచ్చి నష్టం వచ్చేది. సింగరేణి యాజమాన్యం పుణ్యమా అంటూ అద్దె లైట్లు వచ్చాయి. మంచి నీటి సౌకర్యం కూడా కల్పిస్తే బాగుంటుంది.

– కె.రాజకుమారి, కూరగాయల వ్యాపారి, గరిబ్‌పేట

కార్మికుల సౌకర్యార్థం ఎల్ ఈడీ లైట్లు ఏర్పాటు..



మార్కెట్ సెంటర్‌లో లైటింగ్ లేక వినియోగదారులు, చిరు వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. వారి సమస్యలను మాకు విన్నవించారు. మేము ఏరియా జీఎం దృష్టికి తీసుకెళ్లి 200 వాట్ల సామర్థ్యం గల 12 ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేశాం.

– టి.శ్రీకాంత్, ఎస్ఈ ఏరియా వర్క్‌షాప్, కొత్తగూడెం ఏరియా

సమస్యకు పరిష్కారం..

మార్కెట్ సెంటర్ ఇప్పుడు రాత్రిళ్లు పగటి పూటను తలపిస్తున్నది. గతంలో చీకటిగా ఉండి ఇబ్బందికరంగా ఉండేది. అధికారులు పరిస్థితిని గమనించి లైట్లు ఏర్పాటుతో చేయడంతో సమస్యకు పరిష్కారం లభించింది. వినియోగదారులు, వ్యాపారులు, సింగరేణీయులకు ఇప్పుడు సౌకర్యవంతమైన వాతావరణం అందుబాటులోకి వచ్చింది.

– కొంకటి కృష్ణ, సింగరేణి ఉద్యోగి, రుద్రంపూర్

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు

పాల్వంచ రూరల్, డిసెంబర్ 30: రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీచైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ అన్నారు. నాగారంకాలనీ పంచాయతీలో శనివారం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. అనంతరం దరఖాస్తుదారులతో స్వయంగా మాట్లాడారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో అప్పారావు, ఏపీవో పోరండ్ల రంగా, సర్పంచ్ విజయలక్ష్మి, ఏఈ నీలావతి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పర్యటన..

అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 30: ప్రజల కోసమే ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజాపాలన గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. శనివారం మండలంలోని పెంట్లం, గుంపెన పంచాయతీల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తులను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు చేర్చేందుకు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు.

ప్రతి దరఖాస్తును స్వీకరించాలి: కలెక్టర్

పాల్వంచ, డిసెంబర్ 30: ప్రజాపాలన గ్రామసభల్లో అధికారులు దరఖాస్తుదారులు ఇచ్చే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక ఆల ఆదేశించారు. శనివారం ఆమె పాల్వంచ పట్టణంతో పాటు టేకులపల్లి మండలం ప్రగళ్లపల్లిలో నిర్వహించిన గ్రామసభలను పరిశీలించి సంబంధిత అధికారులు, సిబ్బందికి సూచనలిచ్చారు. ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలన్నారు. ప్రజాపాలన దరఖాస్తులను జిరాక్సు తీసి విక్రయించే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. 31న ఆదివారం, 1న ప్రభుత్వ సెలవు రోజులు అని, ఆ రోజుల్లో గ్రామసభలు ఉండవని తెలిపారు. తిరిగి 2 నుంచి 6 వరకు సభలు జరుగుతాయన్నారు.

కొత్తగూడెం పట్టణంలో..

కొత్తగూడెం అర్బన్, డిసెంబర్ 30 : కొత్తగూడెం పట్టణంలోని 2, 6, 10, 14, 18, 22, 26, 30, 34వ వార్డుల్లో ఆయా కౌంటర్ల ద్వారా అధికారులు, టీమ్ సభ్యులు ప్రజల నుంచి ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ రఘు కార్యక్రమాన్ని సమీక్షించారు. మొత్తం తొమ్మిది వార్డుల్లో 3,573 దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు చెప్పారు.

టేకులపల్లి మండలంలో..

టేకులపల్లి, డిసెంబర్ 30: ప్రజాపాలన గ్రామసభలు కొనసాగుతున్నాయి. మండలంలోని గోలియాతండా, రాంపురం గ్రామ సభల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ.. ఐదు గ్యారంటీలపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఇల్లెందు నియోజకవర్గ ప్రత్యేకాధికారి కాశయ్య, డీఎల్‌పీవో రాజీవ్‌కుమార్, తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో కె.వీరబాబు పాల్గొన్నారు.

మణుగూరు పట్టణంలో..

మణుగూరు టౌన్, డిసెంబర్ 30: మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట గ్రామంలో జరిగిన సభలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజాపాలన గ్రామసభల ద్వారా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు ఎటువంటి అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

బూర్గంపహాడ్ మండలంలో..

సారపాక, డిసెంబర్ 30: మండలంలోని మోరంపల్లిబంజర, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, ఇరవెండి గ్రామాల్లో శనివారం గ్రామసభలు జరిగాయి. మొత్తం 3,858 (మోరంపల్లిబంజర్‌లో 1,407, ఇరవెండిలో 621, నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో 1,930) దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. జడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, తహసీల్దార్ తిరుమలాచారి, ఎంపీడీవో వివేక్‌రామ్, ఎంపీవో సునీల్‌శర్మ, ఏవో శంకర్, ట్రాన్స్‌కో ఏఈ ఉపేందర్ పాల్గొన్నారు.

ఆళ్లపల్లి మండలంలో..

ఆళ్లపల్లి, డిసెంబర్ 30: మండలంలోని అనంతోగు, నడిమిగూడెంలో శనివారం గ్రామ సభలు జరిగాయి. ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి, ఎంపీడీవో రామారావు, తహసీల్దార్ వీరభద్రం, ఎంపీవో శ్రీనివాస్, సర్పంచులు నరసింహారావు, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

చర్ల మండలంలో..

చర్ల, డిసెంబర్ 30: మండలంలో మూడోరోజున పూసుగుప్ప, పెద్దపలి, పులిగుండాల,కొత్తపల్లిలో గ్రామసభలు జరిగాయి. కొత్తపల్లి గ్రామసభలో 90 ఏళ్ల వయసున్న మునిగేల లక్ష్మి, క్యూలో నిలబడి తన దరఖాస్తును అధికారులకు అందజేసింది.

కరకగూడెంలో..

కరకగూడెం, డిసెంబర్ 30: మండలంలోని తాటిగూడెం, వెంకటాపురంలో శనివారం గ్రామసభలు జరిగాయి. ఎంపీడీవో శంకర్, తహసీల్దార్ చంద్రశేఖర్, సర్పంచులు కొమరం విశ్వనాథం, పాపక్క పాల్గొన్నారు.

దుమ్ముగూడెం మండలంలో..

పర్ణశాల, డిసెంబర్ 30: మండలంలోని చిన్నబండ్రేవు, పైడిగూడెం గ్రామ సభలను ఎంపీడీవో ముత్యాలరావు నిర్వహించారు. సర్పంచ్ జయ, కార్యదర్శి శైలజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట రూరల్‌లో...

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 30: మండలంలోని మల్లాయిగూడెం, బచ్చువారిగూడెం, కొత్తమామిళ్లవారిగూడెం, నారంవారిగూడెం కాలనీలో నిర్వహించిన గ్రామసభల్లో ప్రజలనుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, సర్పంచ్ రాజశేఖర్, తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీవో సీతారామరాజు, అధికారులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట టౌన్‌లో..

అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 30: పట్టణ పరిధిలోని గుర్రాలచెరువు పంచాయతీలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో అధికారులు ప్రజలను నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, ఎంపీడీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి దరఖాస్తులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జారే

పాల్వంచ రూరల్: దరఖాస్తులను పరిశీలిస్తున్న జడ్పీ చైర్మన్ కంచర్ల

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

మణుగూరు రూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

పాల్వంచ: దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్

సత్వర న్యాయం కోసమే లోక్‌అదాలత్

జిల్లా జడ్జి పాటిల్ వసంత్

మాట్లాడుతున్న జిల్లా జడ్జి పాటిల్ వసంత్

చుంచుపల్లి, డిసెంబర్ 30: కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకే లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, రాజీమార్గంలో నడిచే వారికి ఇది రాచమార్గమని జిల్లా జడ్జి పాటిల్ వసంత్ అన్నారు. జిల్లాకేంద్రంలోని కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన లోక్‌అదాలత్‌లో ఆయన మాట్లాడారు. ఉమ్మడి కుటుంబం విచ్ఛిన్నం కావడంతో కుటుంబాల్లో కలతలు పెరిగాయని, కలహాలు పెరిగి కొందరు కోర్టు చుట్టూ తిరుగుతున్నారన్నారు. దీని ద్వారా కాలం, డబ్బు వృథా అవుతాయన్నారు. కక్షిదారులు ఒక్క అడుగు రాజీమార్గం వైపు అడుగు వేస్తే రెండు వైపులా లాభం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామారావు, జూనియర్ సివిల్ జడ్జి సుచరిత పాల్గొన్నారు.

'కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి'

రామవరం, డిసెంబర్ 30 : కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జీవితాన్ని సార్థకం చేసుకోవాలని జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్, రామవరంశాఖల అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. రుద్రంపూర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన సంవత్సరాన్ని మంచిపనితో ప్రారంభించాలని సూచించారు. జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో 'కాలం సాక్షిగా కరిగిపోతుంది జీవితం' అనే అంశంపై సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థినికి ప్రోత్సాహం

చుంచుపల్లి, డిసెంబర్ 30 : ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని పొట్టబత్తిని మనీషాకు తెలంగాణ పద్మశాలీ ఉద్యోగుల సంఘం జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందించారు. శనివారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన పద్మశాలీ వన సమారాధనలో పద్మశాలీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతుల లక్ష్మీనారాయణ, కార్యదర్శి దూలం నటరాజ్ రూ.10,116 అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాజుగౌడ్‌కు సన్మానం

పాల్వంచ, డిసెంబర్ 30 : తెలంగాణ ఉద్యమ నాయకుడు, పాల్వంచ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్‌ను జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు దిండిగల రాజేందర్ సన్మానించారు. శనివారం జరిగిన రాజుగౌడ్ జన్మదిన వేడుకల్లో ఆయనకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. జయరాం, మునీర్, సంతోష్, శివ, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరం

అశ్వారావుపేట, డిసెంబర్ 30: విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దమ్మపేట విశ్రాంతి ఉద్యోగుల సంఘ భవనంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఖమ్మానికి చెందిన శరత్ మ్యాక్సీ విజన్ ఆస్పత్రి బృందం శ్రీనివాస్, పృథ్వీ, రవికుమార్ 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ముజాహిద్ కంటి పరీక్షలు చేయించుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడు అజయ్‌కుమార్, సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

స్కూల్ బస్ క్లీనర్ కుటుంబానికి సాయం

మణుగూరు టౌన్, డిసెంబర్ 30: ప్రైవేట్ స్కూల్ బస్ క్లీనర్‌గా పనిచేస్తున్న గంగయ్య ఇటీవల మృతిచెందాడు. ఆయన కుటుంబానికి తెలంగాణ ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లు, క్లీనర్ల సంఘం సభ్యులు శనివారం రూ.11,900, అర క్వింటా బియ్యం అందజేశారు. వెంకట్‌రెడ్డి, శ్రీరామ్‌మూర్తి, వెంకట్, యాకయ్య, కృష్ణారెడ్డి, వేణు, రాకేష్, క్లీనర్లు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐటీసీలో రక్తదానం

సారపాక, డిసెంబర్ 30: రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర ఆధ్వర్యంలో సారపాక ఐటీసీలో శనివారం రక్తదాన శిబిరం జరిగింది. 100 మంది రక్తదానం చేశారు. శిబిరాన్ని ఐటీసీ యూనిట్ హెడ్ సిద్ధార్థ మహంతి, హెచ్ఆర్ జీఎం శ్యామ్‌కిరణ్ ప్రారంభించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జయంత్‌కుమార్ దాస్, కేవీఎస్ గోవిందరావు పాల్గొన్నారు.

బుర్రకథ కళాకారుడు ధర్మరాజుకు నివాళి

నివాళులర్పిస్తున్న ప్రముఖులు

కొత్తగూడెం అర్బన్, డిసెంబర్ 30: సుజాతనగర్ మండలం సింగభూపాలేనికి చెందిన బుర్రకథ కళాకారుడు గోరంట్ల ధర్మరాజు శుక్రవారం మరణించారు. శనివారం మృతుడి స్వగ్రామంలో జరిగిన అంతిమయాత్రలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులు సాబీర్‌పాషా, మొక్కల వెంకటయ్య, వెంకటపుల్లయ్య, జినుగు బాలశౌరి, గోనె శ్రీకాంత్, మేరెడ్డి జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు. ధర్మరాజు మృతదేహానికి నివాళి అర్పించారు.

నివాళి అర్పించిన ఎమ్మెల్యే తెల్లం

భద్రాచలం, డిసెంబర్ 30: పట్టణంలోని శాంతినగర్ కాలనీ నివాసి చింతల కృష్ణబాబు (65) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. మృతదేహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సందర్శించి, కుటుంబీకులను పరామర్శించారు.

పేదలకు రగ్గుల పంపిణీ

పాల్వంచ రూరల్, డిసెంబర్ 30: మందెరికలపాడుకు చెందిన 40 మంది నిరుపేదలకు శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ సభ్యులు రగ్గులు అందించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు చేపూరి బ్రహ్మాచారి, పరిటాల చంద్రశేఖర్, ఆరుద్ర సత్యనారాయణ, చాట్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గొత్తికోయ కుటుంబాలకు..

ములకలపల్లి, డిసెంబర్ 30: మండలంలోని కుమ్రం భీం నగర్‌లోని గొత్తికోయ కుటుంబాలకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీఐ వినయ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ వెనిగల్ల వెంకటేశ్వరరావు శనివారం దుప్పట్లు అందజేశారు. ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి ద్వారా ఈ ప్రాంతంలో గిరిజనుల అవసరాలను తెలుసుకుని దుప్పట్లు పంపిణీ చేయడం ఆనందానిచ్చిందన్నారు.

ఆరు గ్యారంటీల దరఖాస్తులు

విక్రయిస్తే కఠిన చర్యలు

చంద్రుగొండ, డిసెంబర్ 30: ఆరు గ్యారెంటీల దరఖాస్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో రేవతి హెచ్చరించారు. శనివారం మద్దుకూరు గ్రామ పంచాయతీలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ జిరాక్స్, ఇంటర్‌నెట్ సెంటర్ల వద్ద దరఖాస్తులు విక్రయిస్తున్నట్లు తెలిసిందని, ఇకపై అటువంటి వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఉచితంగానే దరఖాస్తులు అందజేస్తామన్నారు.

కొనసాగుతున్న నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు

భద్రాచలం, డిసెంబర్ 30: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జర